Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 130
ఆదివారం 17 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## ఇంధన పొదుపు అత్యంత కీలకం
### ఏపీ మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
ఇంధన పొదుపు చర్యలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు ఏపీ మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు. ప్రభుత్వ ఆఫీసులు, పాఠశాలల్లో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ద్వారా వంట చేసుకునే విధానాలు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. విద్యుత్ సంస్కరణలు అందిపుచ్చుకునే తొలి రాష్ట్రం మనదేనని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఇంధన పొదుపు అనేది కీలకం కానుందన్నారు. దేశంలో కోటి సూర్యఘర్ కనెక్షన్లు ఉండాలని ప్రధాని చెప్పారని తెలిపారు. ఒక్క ఏపీలోనే 20 లక్షల కనెక్షన్లు లక్ష్యంగా పని చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.



# పిల్లలే...సంపద!

●మూడో బిడ్డ పుడితే రూ.30 వేలు.. ●నాలుగో బిడ్డకు రూ.40 వేలు: చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు."సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. 2

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి

కూటమి పాలనలో
ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్న జగన్
రాష్ట్రం అభివృద్ధి చెంది ఉంటే రెవెన్యూ
కూడా పెరగాలి కదా అని ప్రశ్న
ఆదాయం తగ్గిపోవడాన్ని ప్రభుత్వం
సంపద సృష్టి అని ఎలా పిలుస్తుందన్న జగన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ వృద్ధి రేటు ఎందుకు 3.22 శాతానికి పడిపోయిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం నిజంగానే అభివృద్ధి చెందితే, దానికి అనుగుణంగా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ఆయన నిలదీశారు. ▶మిగతా 2లో

## రాయల్ ఎన్ ఫీల్డ్ బండెక్కిన చంద్రబాబు...




- శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్‌కు ప్రశంసలు
- హెల్మెట్ ధరించి రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్‌పై కూర్చున్న చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అందరినీ ఆశ్చర్యపరిచారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో భాగంగా ఆయన హెల్మెట్ ధరించి, రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 650 బైక్‌పై ఎక్కారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వివరాల్లోకి వెళితే, ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' ▶మిగతా 2లో

## పోలవరం నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం

అనుకున్న సమయానికి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
నిర్వాసితుల సమావేశంలో చంద్రబాబు ఉద్ఘాటన
రూ.306 కోట్ల పునరావాస ప్యాకేజీ నిధుల అందజేత



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
పోలవరం ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకూడదు.. నిర్వాసితులెవరికీ అన్యాయం జరగనివ్వబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాటన్ జయంతి రోజు నిర్వాసితులతో సమావేశం కావడం, పునరావాస ప్యాకేజీ కింద వారికి నిధులివ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. నిర్వాసితులు ఇబ్బంది పడకూడదనే పోలవరం జిల్లా ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి పోలవరం నిర్వాసిత కుటుంబాలకు చంద్రబాబు చేతుల ▶మిగతా 2లో



## భారత్‌లో 30 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వ.. యూఏఈతో కీలక ఒప్పందం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 16)
భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) మధ్య ఇంధన రంగ భాగస్వామ్యం మరింత బలపడింది. భారత వ్యూహాత్మక చమురు నిల్వ కేంద్రాల్లో (స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్) 30 మిలియన్ బ్యారెళ్ల ముడిచమురును నిల్వ చేసేందుకు యూఏఈ అంగీకరించింది. ప్రధాని నరేంద్ర మోదీ అబుదాబి పర్యటన సందర్భంగా యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో జరిపిన చర్చల అనంతరం ▶మిగతా 2లో

## ఎలక్ట్రిక్ బస్సుల ప్రైవేటీకరణ తప్పనిసరి




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
రాష్ట్రంలో ప్రస్తుతం 10 వేల ఆర్టీసీ బస్సులు సేవలు అందిస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణ కోసం వీటి స్థానంలో 10 వేల ఎలక్ట్రికల్ బస్సులను తీసుకురావాల్సి ఉందని ఛైర్మన్ తెలిపారు. అయితే, ప్రస్తుతం మార్కెట్లో ఒక్కో ఎలక్ట్రికల్ బస్సు ధర దాదాపు రూ. కోటి 60 లక్షలు పలుకుతోందని, మొత్తం 10 వేల బస్సుల కొనుగోలుకు సుమారు రూ. 15,000 కోట్లు ఖర్చవుతుందని వివరించారు. అంతటి భారీ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టే ఆర్థిక స్తోమత అటు ఆర్టీసీకి గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ప్రస్తుతానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను వాడుకుంటూ, ప్రైవేటు ఆపరేటర్లను ఆహ్వానించడం ఒక్కటే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రైవేటు ఆపరేటర్లు పెట్టుబడి పెట్టి బస్సులు నడిపించడం వల్ల సంస్థపై అదనపు భారం తప్పుతుందని అభిప్రాయపడ్డారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై తీవ్ర ఆర్థిక భారం పడిందని కొనకళ్ల నారాయణ స్పష్టం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో డీజిల్ ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రయాణికులపై భారం పడకుండా బస్సు ఛార్జీలను పెంచబోమని తేల్చిచెప్పారు. డీజిల్ బస్సుల నిర్వహణకు కిలోమీటర్‌కు రూ. 19 ఖర్చవుతుండగా, ఎలక్ట్రికల్ బస్సులకు కేవలం రూ. 7 మాత్రమే అవుతుందని ▶మిగతా 2లో

## మోదీ పొదుపు పిలుపు.. మహానాడును ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నామన్న కొల్లు రవీంద్ర

ఇంధన సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని టీడీపీ పొదుపు చర్యలు
మహానాడు కార్యక్రమం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి పరిమితం
నియోజకవర్గాల్లో క్లస్టర్ల వారీగా పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేస్తామన్న కొల్లు రవీంద్ర



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పొదుపు పిలుపునకు అనుగుణంగా, తెలుగుదేశం పార్టీ 'మహానాడు' కార్యక్రమాన్ని ఈసారి పూర్తిగా ఆన్‌లైన్ (డిజిటల్) పద్ధతిలో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించారని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా ఏర్పడిన ▶మిగతా 2లో

## 'మహిళా సాధికారత' ఛైర్‌పర్సన్‌గా మరోసారి పురందేశ్వరి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 16)
మహిళా సాధికారత పార్లమెంటరీ కమిటీ ఛైర్‌పర్సన్‌గా రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వరుసగా రెండోసారి నియమితులయ్యారు. ఈ నెల 21 నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుంది. ఇందులో లోక్‌సభ నుంచి 18 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు నియమితులయ్యారు. మరో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథుర ఎంపీ హేమమాలిని, కేంద్ర మాజీ మంత్రి హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్, రాజ్యసభ నుంచి సుధామూర్తి, పీటీ ఉష, జాతీయ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ రేఖా శర్మలు నియమితులయ్యారు. ఈ కమిటీ గత ఏడాది ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకూ మహిళలకు సైబర్ భద్రత, అసంఘటిత రంగంలో మహిళలకు సంరక్షణ, గిరిజన మహిళలకు వైద్యఆరోగ్య సౌకర్యాలు, జాతీయ, రాష్ట్రాల మహిళా కమిషన్ల పనితీరు గురించి నాలుగు నివేదికలను పార్లమెంటుకు సమర్పించింది. ?య పార్లమెంటు సభ్యుల జీతభత్యాలకు సంబంధించి ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నియమితులయ్యారు.

# జలధార-జలహారతి కార్యక్రమాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్ళాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 16)

ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి 'జలధార - జలహారతి' కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలాగా ముందుకు తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ఈ దిశగా మరింతగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాధించిన పురోగతి పై వాటర్ షెడ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ శనివారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు కూడా కొన్ని నిమిషాల పాటు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని పునరుద్ఘటించారు. క్యాంపు కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లాలో గుర్తించిన పనులు, వాటిలో సాధిస్తున్న పురోగతిని వివరించారు. పనులు చేపట్టక ముందు నీటి నిల్వ వివరాల నమోదు, స్థితిగతులను తెలిపేలా ఫోటోలు, వీడియోలు తీస్తున్నామని, పనులు పూర్తయ్యాక కూడా ఇదే విధంగా చేసి సాధించిన ఫలితాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ పనుల్లో ప్రజలను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, భూగర్భజల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 16)

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శనివారం పొదిలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తి గురించి, డెంగ్యూ వ్యాధి లక్షణాలు, డెంగ్యూ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

థీమ్ : డెంగ్యూ నివారణ మన అందరి బాధ్యత చెక్(పరిశీలించండి) – క్లీన్(శుభ్రం చేయండి) – కవర్ (మూతలు పెట్టండి)

వ్యాప్తి : డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్టై అనే దోమ ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుంది.

లక్షణాలు : ఈ వ్యాధి కలిగిన వారు జ్వరం, తలనొప్పి, కళ్ళు ఎర్రబడడం, ఇంటర్నల్ బ్లీడింగ్ వంటి లక్షణాలు , రక్త కణాలు తగ్గిపోవును.

జాగ్రత్తలు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీటితొట్లు వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలి. కొబ్బరి బొండాలను రెండుగా చీల్చి పారవేయాలి. పగిలిన గ్లాసులు, కూలర్లు, ఫ్రిడ్జ్‌లలో ఉన్న మురికి నీటిని శుభ్రం చేసుకోవాలి. డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు ఎవరిలోనైనా గుర్తిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి చికిత్స చేయించుకోవలసినదిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరత్ చంద్ర, పొదిలి సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణ, సూపర్వైజర్ మెరీనా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులురెడ్డి, ఆశాలు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# పిల్లలే..సంపద!

రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం.

గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది. స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి.స్వచ్ఛాంధ్రలో భాగంగా ఇవాళ్టి నుంచే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభిస్తున్నాం. అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుంది. ఇందులో భాగంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతిరోజూ క్లీన్‌డ్రైవ్‌లు చేయాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెల్లడం కాదు.. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలి" అని చంద్రబాబు అన్నారు.

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి

వైసీపీ పాలనలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ. 85,922.23 కోట్ల ఆదాయం వచ్చిందని జగన్ గుర్తుచేశారు. గడిచిన రెండేళ్లలో సాధారణంగా ఉండాల్సిన 8 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకున్నా, 2025–26 నాటికి ఈ పన్నుల ఆదాయం రూ. 1,00,219.69 కోట్లకు చేరాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో వాస్తవంగా వచ్చింది కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమేనని చెప్పారు. ఈ లెక్కల ప్రకారం అంచనాల కంటే దాదాపు రూ. 13,667 కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడాన్ని చంద్రబాబు ప్రభుత్వం 'సంపద సృష్టి' అని ఎలా పిలుస్తుందని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

## ఎలక్ట్రిక్ బస్సుల ప్రైవేటీకరణ తప్పనిసరి

గణాంకాలను వివరించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో ఎలక్ట్రికల్ బస్సులను రంగంలోకి దించడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు, సంస్థకు ఖర్చులు కలిసివచ్చి ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి వీలవుతుందని ఆర్టీసీ ఛైర్మన్ వెల్లడించారు.

## మోదీ పొదుపు పిలుపు.. మహానాడును ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నామన్న కొల్లు రవీంద్ర

విపత్కర పరిస్థితులు, ఇంధన సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.నెల్లూరు వేదికగా భారీ ఎత్తున జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి పరిమితం చేశారు. అక్కడి నుంచే పొలిట్‌బ్యూరో సభ్యులు, ముఖ్య నేతల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా ఈ వేడుకలు జరగనున్నాయి. అయితే కేడర్‌కు ఎటువంటి నిరాశ కలగకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లో క్లస్టర్ల వారీగా పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేసి డిజిటల్ పద్ధతిలో అందరినీ భాగస్వామ్యం చేయనున్నారు. మహానాడు తీర్మానాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఈ స్క్రీన్ల ద్వారానే నాయకులకు, కార్యకర్తలకు చేరవేస్తారు.

ఇదే సమయంలో ఇంధన కొరతను ఆసరాగా చేసుకుని మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలను పెంచితే సహించేది లేదని కొల్లు రవీంద్ర వ్యాపారులను హెచ్చరించారు. కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం లేదని, ధరలను అదుపు చేయడానికి ముఖ్యమంత్రి ఇప్పటికే ఒక ప్రత్యేక కమిటీని నియమించారని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో పనిచేస్తున్న ఈ కమిటీ, రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

## భారత్‌లో 30 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వ.. యూఏఈతో కీలక ఒప్పందం

ఈ కీలక ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు సరఫరాలో అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, ఈ ఒప్పందం భారత్ ఇంధన భద్రతకు మరింత బలాన్ని చేకూర్చనుంది. ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ లిమిటెడ్ , అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీమధ్య కుదిరిన వ్యూహాత్మక సహకార ఒప్పందాన్ని ఇరు దేశాధినేతలు స్వాగతించారు.ఇంధన రంగంలో యూఏఈ భారత్‌కు ఒక ముఖ్యమైన భాగస్వామి అని విదేశాంగ శాఖ పేర్కొంది. ముడిచమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ సరఫరాలను కలుపుకొని సమగ్ర ఇంధన భాగస్వామ్యం కోసం కృషి చేయాలని ఇరుపక్షాలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా, భారత్‌లో వ్యూహాత్మక గ్యాస్ నిల్వలను ఏర్పాటు చేయడంపైనా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , అడ్నాక్ మధ్య దీర్ఘకాలిక ఎల్పీజీ సరఫరా ఒప్పందం కుదరడంపైనా నేతలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలో ఇంధన రంగంతో పాటు ఇతర రంగాల్లోనూ పలు ఒప్పందాలు కుదిరాయి. బ్యాంకింగ్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ రంగాల్లో భారత్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ముందుకొచ్చింది. రక్షణ, నౌకా సహకారం, నౌకా నిర్మాణం, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లోనూ సహకరించుకోవాలని నిర్ణయించాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలకు భద్రత కల్పించడం వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. యూఏఈపై జరిగిన దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## పోలవరం నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం

మీదుగా రూ.306.61 కోట్ల పునరావాస ప్యాకేజీ నిధుల చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పునరావాస కాలనీల్లో నిర్మించిన ఇళ్ల తాళాలు అప్పగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గిరిజన నియోజకవర్గాలైన పోలవరం, రంపచోడవరాలను అన్నివిధాలా తీర్చిదిద్దుతాం. భూములు కోల్పోయిన నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం. పోలవరం ప్రాజెక్టు అనుకున్న సమయానికి పూర్తవుతుంది. గోదావరి, కావేరి నదులను అనుసంధానిస్తాం. గంగా కావేరి నదుల అనుసంధానం జరగాలనేది నా కోరిక. అలా చేస్తే దేశంలో నీటి ఎద్దడే ఉండదు' అని వెల్లడించారు.

వైకాపా పాలకులు ప్రాజెక్టును నాశనం చేశారు..

'2022 వరదల సమయంలో పోలవరం ముంపు గ్రామాల్లో పర్యటించా. నాటి వైకాపా ప్రభుత్వం వరద బాధితులకు కనీసం భోజనం, నీళ్లు కూడా అందించలేదు. 2019 తర్వాత కూడా మా ప్రభుత్వం కొనసాగి ఉంటే 2020 నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. నిర్వాసితులకు పరిహారం పెంచుతామని చెప్పి వారిని మోసం చేశారు. వైకాపా పాలకులు అధికారులను, గుత్తేదారుని మార్చి.. ప్రాజెక్టును నాశనం చేశారు. 2027 గోదావరి పుష్కరాల కన్నా.. ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం' అని సీఎం స్పష్టం చేశారు.

వైకాపా ప్రభుత్వంలో నమ్మకం పోయింది: నిర్వాసితులు

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో పరిహారం, పునరావాస కాలనీల నిర్మాణ పనులు ఎలా ఉండేవి.. ఇప్పుడు ఎలా జరుగుతున్నాయో వారు సీఎంకు వివరించారు. "వైకాపా ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, మాకు అందాల్సిన పరిహారంపై నమ్మకం కోల్పోయాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పోలవరం నిర్మాణం పూర్తవుతుందన్న నమ్మకం కలిగింది. పరిహారం అందుతుందన్న భరోసా వచ్చింది. చంద్రబాబు సీఎం అయ్యాక నాలుగు విడతల్లో పరిహారం ఇవ్వడం ఆనందంగా ఉంది" అని నిర్వాసితులు చెప్పారు.

జగన్ హయాంలో రూ.3,800 కోట్లు పక్కదోవ పట్టించారు

పోలవరం నిర్వాసితులకు ఎన్డీయే ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. '2025 జనవరిలో రూ.800 కోట్లు, అక్టోబరులో రూ.1,000 కోట్లు, 2026 మార్చిలో రూ.220 కోట్లు.. ఇప్పుడు రూ.307 కోట్లు పోలవరం నిర్వాసితులకు అందించాం' అని వెల్లడించారు. పరిహారం పొందే విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దని మంత్రి చెప్పారు. జగన్ హయాంలో నిర్వాసితులకు పైసా ఇవ్వకపోగా కేంద్రం రీయింబర్స్ చేసిన నిధుల్లోనూ రూ.3,800 కోట్లు పక్కతోవ పట్టించారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, పునరావాస కమిషనర్ ప్రశాంతి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్ ఫీల్డ్ బండెక్కిన చంద్రబాబు...

కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పోలీసులను అభినందించారు. అనంతరం స్వయంగా హెల్మెట్ పెట్టుకుని బైక్‌పై కూర్చుని యువతకు ఆదర్శంగా నిలిచారు.ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర అధికారులు ఉన్నారు. అంతకుముందు, ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలోని 'స్వర ఆర్ట్ గ్యాలరీ' స్టాల్‌లో గిరిజనులు రూపొందించిన ఓవర్‌కోట్‌ను కొనుగోలు చేసి అక్కడే ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యమంత్రి ఇలా బైక్‌పై కనిపించడం స్థానికంగా ఆసక్తిని రేకెత్తించగా, ఈ వీడియోపై నెటిజన్లు సరదాగా స్పందిస్తున్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

### బద్వేల్‌లో ఘనంగా 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' ర్యాలీ

### ర్యాలీలో పాల్గొన్న ఆర్డీఓ చంద్రమోహన్, కమిషనర్ నరసింహారెడ్డి, తహసీల్దార్ పీర్ మున్ని

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 16)

బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్" అనే ముఖ్య ఉద్దేశంతో స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద నుండి ఈ భారీ ర్యాలీ ప్రారంభమైంది.పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఏ. చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి, తహసీల్దార్ ఎస్ పీర్ మున్నిలు మాట్లాడుతూ పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్లాస్టిక్ రహిత బద్వేల్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా అధికారులతో కలిసి అందరూ పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు.

ప్రత్యామ్నాయాలపై అవగాహన :

ఒక్కసారి మాత్రమే వాడే ప్లాస్టిక్ కవర్లు, కప్పుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని అధికారులు సూచించారు. వీటికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఒక్కరూ జనపనార సంచులు,గుడ్డ సంచులు, స్టీల్ బాటిళ్లను ఉపయోగించేలా అలవాటు చేసుకోవాలని ప్రచారం చేశారు.

నాలుగు రకాలుగా చెత్త వర్గీకరణ తప్పనిసరి:

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు మరియు ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు)లను నాలుగు రకాలుగా వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ వాహనాలకు అందించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, ఎక్సైజ్ సీఐ సీతారాం, అటవీ శ్రేణి అధికారి నయీమ్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, మెప్మా మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.











ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ **వెలుగు**

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

02.05.26    శనివారం


## సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక పిజిఆర్ఎస్ జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 16)

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రభుత్వం నియోజకవర్గస్థాయిలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. మార్కాపురం పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో శనివారం నిర్వహించిన ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పై టీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చి ప్రజలను నిరాశకు గురిచేయ వద్దన్నారు. నెలలోపు పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు నియోజకవర్గస్థాయిలో ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై తాహసిల్దార్లు శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలన్నారు. పీజీ ఆర్ఎస్ ను తేలిగ్గా తీసుకోవద్దని సహాయక కారణాలతో ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యాక్రమానికి వచ్చిన 111 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ కు సంబంధించి 86, ఇతర సమస్యలపై 25 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 111 అర్జీలు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు శుక్రవారంలు - సమస్యల పరిష్కారం (తరువాయి 4లో...)

# పీఎం మోదీ, సీఎం చంద్రబాబు సూచనలతో ఇంధన పొదుపు పై ప్రత్యేక దృష్టి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 16)

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇంధన పొదుపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఖర్చులు తగ్గించుకునే దిశగా ప్రజలు పగటిపూట తమ ఇళ్లపైనే సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకుని వినియోగించుకోవాలని సీఎం సూచిస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సామర్థ్యంతో 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తుండగా, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 20 లక్షల కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలను భారతదేశం నిత్యం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. సౌరశక్తి, గాలి ద్వారా ఇలా ప్రత్యమ్నాయ పద్ధతుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సీఎం చెప్పారన్నారు. ప్రతి ఇంటిపై 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. బీసీలకు అదనంగా ఇంకో రూ.20 వేలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్లకు మొత్తం రూ.1.25 లక్షల సబ్సిడీని ప్రభుత్వమే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, హాస్పిటల్స్ పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి.. ప్రజలపై భారం పడకుండా ఉండేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ బిల్లులు పెంచకుండా ఎటువంటి ఖర్చులు ఉన్నా (తరువాయి 4లో...)

భవిష్యత్తులో ఇంధన పొదుపు చాలా కీలకం కానుంది

ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టిసారించక తప్పదు

తొలి నుంచి పునరుత్పాదక విద్యుత్ కు కూటమి ప్రభుత్వం పెద్దపీట

సంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రాధాన్యం ఇస్తూ

విద్యుత్ ఛార్జీలు తగ్గించేలా అడుగులు

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

# మద్యం కావాలంటూ సెల్ టవర్ ఎక్కిన యువకుడు



### చాకచక్యంగా దింపిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మే 16)

మద్యం కావాలంటూ ఓ యువకుడు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సెల్ టవర్ ఎక్కి విన్యాసాలు చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని తిరుమలగిరి కాలనీకి చెందిన (చెంచు) హనుమంతు అనే యువకుడు ఎర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఉన్న సెల్ టవర్ ఎక్కి రెండు గంటల పాటు హల్చల్ చేశాడు. అక్కడే ఉండి విన్యాసాలు చేస్తూ పోలీసులను, అగ్నిమాపక శాఖ సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేశాడు. అతని తాలూకు బంధువులు పోలీసులు అతనికి నచ్చజెప్పడంతో యువకుడు క్రిందకి దిగి వచ్చాడు. నీకు ఏమి కావాలి అని ఎస్ఐ దేవకుమార్ ఆ యువకుడిని అడుగుగా అతడు తనకు మద్యం కావాలి... ఇప్పించండి సార్ అంటూ బదులిచ్చాడు. ఆ యువకుడు అప్పటికే అధికంగా మద్యం మత్తులో ఉండడంతో 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

మన ఇల్లు, మన వీధి, మన గ్రామం నినాదంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత చర్యలు పాటించాలి

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం

సెర్ప్, డిఆర్ డిఏ సహకారంతో మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం

కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

యుద్ధ ప్రభావం నేపథ్యంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ప్రజలంతా పొదుపు చర్యలు పాటించాలి

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, మే 16)



గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా డస్ట్ బిన్ తో చెత్త సేకరించి పరిసరాలు శుభ్రపరిచారు. అనంతరం నిర్వహించిన సభలో స్వచ్ఛతపై ప్రజల చేత మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం, మన మండలం, మన జిల్లా, మన రాష్ట్రం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. అర్హులైన వారందరికీ తల్లికి వందనం, స్త్రీ శక్తి, దివ్యాంగశక్తి, దీపం, అన్నదాత సుఖీభవ వంటి అన్ని పథకాలు అందజేస్తున్నాం. సెర్ప్, మెప్మా, డిఆర్ డిఏ సహకారంతో మహిళలకు సబ్సిడీకి రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి కల్పనతో వారిని (తరువాయి 4లో...)



# పరిశుభ్రతతో ఆరోగ్యం... గౌరవం..!

ప్రజల భాగస్వామ్యంతోనే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

కలిసి రావాలని జిల్లా కలెక్టర్ పిలుపు

సజ్జాపురంలో ప్రతిజ్ఞ చేయించిన రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, సంతమాగులూరు, మే 16)

పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు గౌరవం కూడా పెరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి సంతమాగులూరు మండలం సజ్జాపురంలో ' పల్లె నిద్ర' లో పాల్గొని స్వర్ణ గ్రామ సచివాలయంలో నిద్రించిన కలెక్టర్, శనివారం ఉదయం అదే గ్రామంలో నిర్వహించిన ' స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులతో కలిసి పారిశుధ్య పనుల్లో ఆయన భాగస్వామి అయ్యారు. అనంతరం చర్చి సెంటర్లో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ' స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ' కార్యక్రమాన్ని 17 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలో ' ప్లాస్టిక్ రహిత రాష్ట్రం ' అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ప్లాస్టిక్ ను, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించవద్దని సూచించారు. పాత ప్లాస్టిక్, ఇనుము డబ్బాలను తీసుకుని, ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను ఇచ్చేందుకు ' స్వచ్ఛరథం ' ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీనిని వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకుంటామని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రజలతో ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.



**గ్రామంలో విస్తృత పర్యటన** బీ పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన క్షేత్రస్థాయి సమస్యలను పరిశీలించేందుకు శనివారం వేకువజామునే సజ్జాపురంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. స్థానిక రక్షిత త్రాగునీటి పథకాన్ని పరిశీలించి, నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నీటిలోని ఖనిజాల విశిష్టతను ప్రజలకు వివరించి, ప్రభుత్వం సరఫరా చేస్తున్న కొళాయి నీటినే తాగాలని ప్రజలకు సూచించారు. స్వయంగా కలెక్టరే నీటిని తాగి ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక స్మశానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ స్థలం కబ్జాకు గురికా కుండా చర్యలు తీసుకోవాలని, పక్కనే ఉన్న వాగు వలన ఇది ముంపునకు గురికాకుండా మట్టితో లెవలింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించి, తడి చెత్త – పొడి చెత్తను ఇళ్ల వద్దే వేరుచేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని ప్రజలకు కలెక్టర్ అవగాహన కల్పించారు. గ్రామంలోని ' చెత్త నుంచి సంపద తయారీ కేంద్రా'న్ని ఆయన పరిశీలించారు. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మించి విస్తృతంగా వినియోగంలోకి తేవాలని (తరువాయి 4లో...)

# పరిశుభ్రతతో ఆరోగ్యం... గౌరవం..!

అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కొన్ని సంవత్సరాలుగా కొండ దిగువ ప్రాంతంలో తాము పశువులను మేపుకుంటున్నామని, ఈ విషయంలో తమకు సహాయం చేయాలని స్థానికులు కోరగా ఆ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆ మేరకు కాపరులు తమ పశువులను మేపుకునేందుకు అనుమతించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎస్సీ కాలనీలో సిమెంటు లింకు రోడ్లు కావాలని, స్థానిక ప్రాథమిక పాఠశాల గోడలకు గ్రిల్స్ ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరగా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ జాన్సన్, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.











## పీఎం మోదీ, సీఎం చంద్రబాబు సూచనలతో ఇంధన పొదుపు పై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వమే భరించిందని చెప్పుకొచ్చారు. గతంలో ఉన్న 5 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించేలా సీఎం చొరవ చూపారన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి, ప్రజలపై భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సూచనలను అందరం ఆచరించాలని మంత్రి సూచించారు. అందులో భాగంగానే తమ ప్రొటోకాల్ వాహనాలను తగ్గిస్తున్నామన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ సుంకమంటూ ప్రజలపై విపరీతంగా భారం వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మొదటగా 13 పైసలు తగ్గించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారం పడకుండా చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. గతంలో సీఎం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వగలిగిన స్థాయికి వచ్చామన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సలహాలు, సూచనల మేరకు క్లీన్ ఎనర్జీ ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఎలాంటి విద్యుత్ సంస్కరణలు ఉన్నా వాటిని అందిపుచ్చుకునే తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వివరించారు.

# గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత







ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. యుద్ధ ప్రభావం నేపథ్యంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రజలంతా పొదుపు చర్యలు పాటించాలి. పొదుపు చర్యల్లో భాగంగానే సీఎం



చంద్రబాబు నాయుడు మహానాడు రద్దు చేశారు. రాబోయే రోజుల్లో వచ్చే సమస్యలను ముందుగా అధిగమించేశీదుకే ప్రభుత్వం పొదుపు చర్యల్ని చేపట్టింది. పొదుపు చర్యల్ని ప్రజలంతా పాటించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. అనంతరం సింగరాయకొండలో వరాహ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ వీరాంజనేయస్వామిలను మంత్రి దర్శించుకున్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 16)**

స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అవగాహన,ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సింగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు . "ప్లాస్టిక్‌ను అరికట్టాలి -పర్యావరణాన్ని కాపాడాలి" అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కిరణా షాప్‌ల యజమానులకు ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు, ఏవో శ్రీనివాసరావు, ఏపీఓ ఆంజనేయరాజు, పంచాయతీ కార్యదర్శులు, మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక పిజిఆర్ఎస్

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



ఎజెండాగా చేపట్టిన ఈ కార్యక్రమం నాలుగు శుక్రవారంల లోపు ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నియోజకవర్గంలో వచ్చే నాలుగు శుక్రవారాలు జరుగుతుందన్నారు. మిగిలిన అర్జీదారులు వచ్చే శుక్రవారం తమ అర్జీలను సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్, ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.






# నాణ్యమైన విద్యకు మరో మైలురాయి

### శ్రీ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో తొలి ఆటోనమస్ బ్యాచ్ ఫలితాల విడుదల

### విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి మరిన్ని అవకాశాలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 16)**

కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ స్వయం ప్రతిపత్తి హోదా సాధించిన అనంతరం నిర్వహించిన తొలి విద్యా పరీక్షల ఫలితాలను కళాశాల కార్యాలయంలో శనివారం ఘనంగా విడుదల చేశారు. సంస్థ స్వయం ప్రతిపత్తి పొందిన తరువాత నిర్వహించిన మొట్టమొదటి బి.టెక్ ప్రథమ సంవత్సరం, ఎం.టెక్ ప్రథమ సంవత్సరం తొలి ఆటోనమస్ బ్యాచ్ ఫలితాలు అధికారికంగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిందని కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ కృష్ణ చైతన్య తెలిపారు. ఆటోనమస్ హోదాతో విద్యా ప్రమాణాల్లో నూతన మార్పులు ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి హోదా ద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించే అవకాశాలు విస్తరించాయని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన సిలబస్, ప్రాక్టికల్ ఆధారిత బోధన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ విధానాలు విద్యార్థుల భవిష్యత్తుకు మరింత ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం అకాడమిక్ ఫలితాలకే పరిమితం కాకుండా, ఉద్యోగ అవకాశాలు, పరిశోధన రంగం, ఉన్నత విద్యా అవకాశాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

**విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణరెడ్డి మాట్లాడుతూ అటోనమస్ విధానం ద్వారా విద్యార్థులకు నూతన విద్యా పద్ధతులు, ఆధునిక సిలబస్, నిరంతర మూల్యాంకన విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్యల పరిష్కార సామర్థ్యం మరియు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగనాయకులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కిషోర్ లు మాట్లాడుతూ ఆటోనమస్ విధానంలో పరీక్షల నిర్వహణ పూర్తిస్థాయి పారదర్శకతతో జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానాలు అత్యున్నత ప్రమాణాలతో అమలు చేయబడినట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిభకు తగిన గుర్తింపు లభించేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేక తరగతులు, మెంటరింగ్ విధానం, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ద్వారా మరింత నాణ్యమైన ఫలితాలను సాధించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి , కరస్పాండెంట్ కృష్ణ చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగనాయకులు , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కిషోర్, సిఎస్ఈ హెచ్ఓడి డాక్టర్ అనిల్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాయే లక్ష్యంగా ముందుకు సాగాలి

## కలెక్టర్ విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి











**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 16)**
మార్కాపురం జిల్లాను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు అధికారులు, ప్రజలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి లు పిలుపునిచ్చారు. మార్కాపురం పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి కలెక్టర్ రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విచ్చలవిడిగా వాడుతున్న ప్లాస్టిక్‌ను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దీనివల్ల పక్షులు, జంతువులు, సముద్ర జీవులు నశించిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ చెత్తను ఇంటి ముందు కానీ, ఆరుబయట వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుభ్రతే ఆరోగ్యానికి మొదటి అడుగని కలెక్టర్ అభివర్ణించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి స్వచ్ఛ మార్కాపురాన్ని సాధిద్దామన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలి

## ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**
ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని మిత్ర స్టాండ్ తర్వాత స్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోల్ నగర కన్వీనర్ టి మహేష్ ఆటో యూనియన్ గౌర అధ్యక్షులు తంబి శ్రీనివాసులు ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో కార్మికులకు సబ్సిడీ ద్వారా డీజిల్, పెట్రోల్ ఇవ్వాలని, పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభం కోసం పెట్రోల్ మూడు 29 పైసలు, డీజిల్ మూడు రూపాయల 24 పైసలు కంపెనీలు పెంచాయని, ఈ ధరలు కేవలం ఆయన కంపెనీల లాభాల కోసం బిజెపి ప్రభుత్వం పెంచిందన్నారు. పెంచిన ధరల కారణంగా ఆటో కార్మికులు, రవాణా కార్మికులకు గుదిబండగా మారిందని ఆరోపించారు. ఇప్పటికే ఫ్రీ బస్ కారణంగా ఆటో కార్మికులు అర్ధాకలితో ఉంటున్నారన్నారు. ఈ పెట్రోల్, డీజిల్ ధరల పెంచిన కారణంగా అప్పుల పాలై ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. వెంటనే పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించకపోతే కార్మికులందరిని ఐక్యం చేసి టైర్ బంద్ కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా, ఆటో కార్మికులకు అందరికీ మిత్ర పథకం వర్తింప చేయకుండా, కూటమి ప్రభుత్వం ఆటో కార్మికుల మీద పెట్రోల్, డీజిల్ భారాలు మోపుతున్నారన్నారు. ఈ పెట్రోల్ ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, ఏదైతే ఎన్నికల్లో భాగంగా ఆటో కార్మికులను ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం భారాలు మోపుతుందన్నారు. గత ప్రభుత్వానికి ఏ గతి అయితే పట్టిందో మీకు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర ఉపాధ్యక్షులు ఎండి బేగ్, డి రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్కె హుస్సేన్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో విశ్రాంత జిల్లా జడ్జి ఎన్‌వీఎస్ తల్పసాయి ప్రత్యేక పూజలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే16)**
శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో విశ్రాంత జిల్లా జడ్జి ఎన్‌విఎస్ తల్పసాయి శనివారం భక్తిశ్రద్ధలతో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వాతావరణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, వేదఘోషల నడుమ స్వామివారికి విశేష ఆరాధనలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు శ్రీ తల్పసాయికి వేద ఆశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఎన్‌విఎస్ తల్పసాయికి దేవస్థానం ధర్మకర్తల మండలి తరపున ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్, ఆలూరు కుమార్ ఆత్రేయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌విఎస్ తల్పసాయి మాట్లాడుతూ శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా శ్రీగిరి గో క్షేత్రం సేవా, శ్రీగిరి చిన్మయ బాల విహారం బాల వికాసం ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధి, భద్రత, సేవా కార్యక్రమాల విస్తరణకు సంబంధించి అవసరమైన పలు సూచనలు, సలహాలను కూడా ఆయన నిర్వాహకులకు అందించారు. భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తూ, ధార్మిక సేవలను విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని సూచించారు.



## నిరుద్యోగ యువతకు అర్హత మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 16)**
కౌశల్ కార్యక్రమంలో భాగంగా గత ఏడాది నిర్వహించిన సర్వేలో నమోదు చేసుకున్న నిరుద్యోగ యువతకు వారి అర్హత మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. సంబంధిత అధికారులతో శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సర్వేలో నమోదు చేసుకున్న వారికి ప్రభుత్వ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, వారి ప్రతిభ ఆధారంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఏర్పాటు చేసే జాబ్ మేళాలలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో జిల్లాలో కూడా మొదటి విడత నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రత్యేక జాబ్ మేళాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉద్యోగాల కోసం ఆసక్తిగా సర్వేలో వివరాలు నమోదు చేసుకున్న యువతకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్దిష్ట సమయాలలో పరీక్షలు కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఆయా విషయాలపై నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో సచివాలయాల నోడల్ ఆఫీసర్ సువార్త, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా ప్రభుత్వ కార్యదర్శి కాటమనేని భాస్కర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోనూ వీరు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**
డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత అని జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదనరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు డెంగ్యూ వ్యాధి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక 16వ డివిజన్ బాలాజీ నగర్‌లోని యానాది కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదనరావు మాట్లాడుతూ ఏడిస్ దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి సంక్రమిస్తుందని తెలిపారు. ఈ దోమ పగలు మాత్రమే కుడుతుందని, అందువలన గృహముల వద్ద దోమలు వృద్ధి పొందే ప్రదేశాలను నీటి నిల్వలను శుభ్రం చేసి వాటి పై మూతలు పెట్టాలన్నారు. పూల కుండీలు, కూలర్లు, టైర్లు, వంటి చోట్ల నీరు నిలవ లేకుండా చేయడం ద్వారా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన నిమిత్తం ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చునని పేర్కొన్నారు. డాక్టర్ జి సాయి సంతోష్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణలో పరిసరాల పరిశుభ్రత ప్రధాన భూమిక వహిస్తుందని తద్వారా కీటక జనిత వ్యాధులనుండి ప్రజలు తమను తాము రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, మానవహారం కార్యక్రమాలలో ఆరోగ్య సిబ్బందితో పాటు ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఎంఓ విజయ భాస్కర్, సబ్ యూనిట్ ఆఫీసర్లు పాతూరి శ్రీనివాసులు, ఇండ్ల సాగర్, హెల్త్ సూపర్వైజర్ ఎం రాఘవేంద్రరావు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో పాటు నగర పురపాలక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

ప్లాస్టిక్‌ను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుకుందాం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్‌లో, జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ప్రతిజ్ఞ ను కూడా చేశారు. పోలీస్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను గుణపం, పారలతో తీసివేశారు. ఇలా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను పోషించారు. పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, వస్త్ర సంచులు, జనపనార సంచులు, కాగితపు సంచులు వంటి వాటిని ఉపయోగించాలని, ఒక్కసారి ఉపయోగించి పారేస్తున్న ప్లాస్టిక్ వస్తువులు ఏళ్ల పాటు ప్రకృతిలో కరుగకుండా ఉండి, మానవజాతికి, వన్యప్రాణులకు, సముద్ర జీవరాశికి ముప్పుగా మారుతున్నాయని, ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించవచ్చున్నారు.

## సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పై అప్రమత్తంగా ఉండాలి





(షణ్ముఖ వెలుగు, కారంచేడు, మే 16)

మహిళలు అత్యవసర పరిస్థితిలో శక్తి యాప్, డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని కారంచేడు ఎస్ఐ ఖాదర్ బాషా సూచించారు. శనివారం కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు గల స్కూల్లో కారంచేడు ఎస్ఐ ఖాదర్ బాషా, చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఆద్వర్యంలో ఉమెన్స్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ ఖాదర్ బాషా మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పోలీస్ శాఖ అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్, డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియాజేసారు.ఇ కార్యక్రమంలో కారంచేడు ఎస్సై ఖాదర్ బాషా, చీరాల సబ్ డివిజన్ శక్తి టీం కానిస్టేబుల్ కె. సుబ్బారావు, మహిళా పోలీసులు మేరీ ఆశ , పద్మజ,స్థానిక మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, యువతులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మద్దిపాటి వెంకటరాజుకి ఘన స్వాగతం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

ఒంగోలు-నెల్లూరు జోనల్ కో ఆర్డినేటర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటారాజుకి ఒంగోలులో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నూతనంగా నియమించిన ఒంగోలు-నెల్లూరు పార్లమెంట్‌ల జోనల్ కో-ఆర్డినేటర్ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం ఒంగోలు నగరం, రామ్ నగర్ 2వ లైన్ లోని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మొదటి సారిగా విచ్చేసిన సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు , కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పార్లమెంట్ కమిటీ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులు అందరూ మద్దిపాటి వెంకటరాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జోనల్ కో ఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్యక్షతన పార్లమెంట్ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా రాజకీయ అంశాల గురించి, పార్టీ కోసం కష్టపడిన పార్టీ నాయకులు కార్యకర్తల గురించి మాట్లాడటం జరిగింది. కమిటీ సభ్యులు అందరూ ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో బాగా పని చేసి ఒంగోలు పార్లమెంట్‌ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధులు దాసరి వెంకటేశ్వర్లు, బీరం అరుణారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసరావు, కార్యదర్శులు కసుకుర్తి అంకరాజు, తంజావూరి శ్రీనివాసమూర్తి, 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, యాలటూరి రవి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి










(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 16)

డెంగ్యూ నివారణ మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మార్కాపురం ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి కరపత్రాలు ఆవిష్కరించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి ఒకసారి నీటి నిలువలు అన్నింటిని ఖాళీ చేసి శుభ్రం చేయాలని తెలిపారు. పూల కుండీలు, కూలర్లు, టైర్లు వంటి చోట్ల నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా శుభ్రం చేసుకోవాలని ఇంటి వద్ద ఉన్న పూల కుండీలు టైర్లు తదితర వస్తువులలో నీటి నిల్వ లేకుండా చూడాలని తద్వారా దోమలను రాకుండా చేసి డెంగ్యూను అరికట్టవచ్చునని అన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి కోర్టు సెంటర్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో రాహుల్, సీహెచ్‌వో నాగేందర్ రెడ్డి, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఒంగోలులో హనుమాన్ శోభాయాత్ర

## హిందూ బంధువులు కుటుంబ సమేతముగా శోభాయాత్రలో పాల్గొనాలి

## విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, హనుమాన్ సేవా సమితి పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

హనుమాన్ జయంతి సందర్భంగా ఒంగోలు నగరంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ , హనుమాన్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర ప్రతి సంవత్సరం వలెనే ఈ సంవత్సరం మే 17 అనగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు హిందువుల ఐక్యత ప్రపంచానికి చాటడానికి కనుల పండుగగా అత్యంత శోభాయమానంగా నగరంలోని రెండు ప్రదేశాల నుండి భారీ ఆంజనేయ స్వామి విగ్రహాలతో, ఒంగోలు పురవీధుల్లో కాషాయ ధ్వజాల రెపరెపలతో, జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని జిల్లా బజరంగ్దళ్ అధ్యక్షులు చిమ్మిరి బాలకృష్ణ, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఈమని బలరాం, విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క ప్రముఖ యినమనమెల్లూరి సీతారామయ్యలు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ కార్యాలయం అయోధ్య భవనంలో శనివారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ యువకుల జయ జయ ధ్వనాలతో, మహిళల కోలాట నర్తనలతో, భజన బృందాల భజన గీతాలతో, చిన్నారుల స్కేటింగ్ తో రెండు వేలకు పైగా విచ్చేసే ద్విచక్ర వాహనాలపై యువతరం చేసే సందడితో భక్తియుతముగా హనుమాన్ శోభాయాత్ర ఒంగోలు నగర పురవీధులలో ఉత్సాహంగా సాగుతుందని తెలిపారు. సంతపేట వీరాంజనేయ స్వామి దేవస్థానం నుండి మొదలై నెల్లూరు బస్టాండు ప్రకాశం భవనం మీదుగా మిరియాల పాలెం కూడలి వద్ద శివాలయం వద్ద నుండి వస్తున్న ర్యాలీని కలుపుకొని మరింత ఉత్తేజంగా బాపూజీ కాంప్లెక్స్, ఆర్టీసీ బస్టాండ్, కర్నూల్ రోడ్ ఫ్లైఓవర్ ప్రక్క నుండి మంగమూరు డొంక జంక్షన్, లాయర్ పేట చిట్టి ఆంజనేయ స్వామి గుడి, కోర్టు సెంటర్, చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద ఈ మహా హనుమాన్ శోభాయాత్ర ముగుస్తుందని వివరించారు. సమావేశములో విశ్వహిందూ పరిషత్ వివిధ క్షేత్ర ప్రముఖులు పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ ప్రాంత సత్సంగ ప్రముఖ సోమ సుబ్బారావు, ప్రాంత టోలీ సభ్యులు సీతారామయ్య, అధ్యక్షుడు తూనుగుంట మల్లికార్జున రావు, కార్యదర్శి ఈమని బలరాము, కోశాధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, గడ్డం శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీను వాసరావు, పసుమర్తి వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళు, బజరంగ్దళ్ చిమ్మిరి బాలకృష్ణ, రామకృష్ణ, దనిశెట్టి రాము, హరిబాబు, పున్నారావు, బత్తుల శ్రీను, సింగోతు రాజేష్, మధు యాదవ్ పాల్గొన్నారు.

# వైశాఖ మాస పూజలు వైభవంగా ముగింపు

## భక్తులతో కిటకిటలాడిన లక్ష్మీనరసింహస్వామి ఆలయం



(షణ్ముఖ వెలుగు, గోపవరం, మే 16)

బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారిపల్లె గ్రామంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వైశాఖ మాసం చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమావాస్య, శని జయంతి, భరణి నక్షత్రం ఒకే రోజు రావడంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. వేకువజామున స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. స్వామి, అమ్మవార్లను నలుపు వస్త్రాలు, పుష్పాలతో అలంకరించగా, యమధర్మరాజు, శనీశ్వర స్వాముల దర్శనాన్ని కూడా భక్తులకు కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ పురాణాల ప్రకారం వైశాఖ అమావాస్య రోజున శనీశ్వరుడు జన్మించారని, భరణి నక్షత్రం యమధర్మరాజుకు సంబంధించినదని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహస్వామి ఆలయంలో దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహిస్తే పితృదోషాలు, శని దోషాలు తొలగి ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమన్నారు. స్వామివారి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డెంగ్యూ పై అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 16)

స్థానిక ప్రాథమిక వైద్యశాల నుండి ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వద్దకు శనివారం జాతీయ డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ డెంగ్యూ పై ప్రజల్లో అవగాహన పెంచడం దీని ప్రధాన ఉద్దేశం. దోమల ద్వారా వ్యాపించే ఈ వ్యాధి కొన్నిసార్లు ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. డెంగ్యూ లక్షణాలను అసలు నిర్లక్ష్యం చేయకూడదు అకస్మాత్తుగా ఎక్కువ జ్వరం రావడం డెంగ్యూ ప్రధాన లక్షణాల్లో ఒకటి, తల బాగా నొప్పిగా ఉండటం, బరువుగా అనిపించడం, కండరాల నొప్పులు శరీరం మొత్తం నొప్పిగా ఉండటం, వికారం వాంతులు బలహీనత వంటి సమస్యలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. దోమ పుట్టకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మల్లికార్జునరావు, హెచ్ఈఓ సురేష్, భాస్కర్, శ్రీనివాస్, సుజాత, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయం

## వినుకొండ మార్కెట్ యార్డులో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం

### మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 16)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అచ్చమైన రైతు పక్షపాతి అని వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ కొనియాడారు. 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వినుకొండ మార్కెట్ యార్డులో శనివారం ఆయన మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు చొరవతో నియోజకవర్గంలో వ్యవసాయ, పర్యావరణ రంగాలు సరికొత్త రూపు సంతరించుకుంటున్నాయని, వినుకొండను 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి







నుండి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, నియోజకవర్గ రైతాంగానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. ఇందులో భాగంగానే మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వ ఉంచిన రైతులకు ఊరటనిస్తూ 6 నెలల కాలపరిమితికి గానూ రూ. 30,33,000 వడ్డీ లేని రుణం మంజూరైందని, ఈ చెక్కులను త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేస్తామని ప్రకటించారు.

ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ, పంట కొనుగోలు చేసిన 48 గంటల లోపే నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోందని మురళీకృష్ణ యాదవ్ తెలిపారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గించేందుకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ట్రాక్టర్లు, గుంటక, పవర్ స్ప్రేయర్లు వంటి పనిముట్లపై చిన్న, సన్నకారు, మహిళా రైతులకు 50 శాతం, ఐదు ఎకరాలు దాటిన వారికి 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందన్నారు. వ్యవసాయంతో పాటు పర్యావరణానికి ప్రాధాన్యత ఇస్తూ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' నిర్వహించామని, నూతనంగా మొక్కలు నాటడంతో పాటు గత సంవత్సరం నాటిన మొక్కల చుట్టూ ఉన్న కలుపును తొలగించి సంరక్షణ చర్యలు చేపట్టామని వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సకాలంలో అందుతున్న ప్రభుత్వ సాయంతో వినుకొండ త్వరలోనే హార్టికల్చర్ హబ్‌గా మారనుందని, రైతులంతా ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కాలంగి శ్రీనివాసరావు, సెక్రటరీ కృష్ణ నాయక్, సూపర్వైజర్ రాఘవ, యార్డ్ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం "ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, పామూరు, మే 16)**

మండలంలోని రావిగుంటపల్లి అంగన్వాడీ కేంద్రం నందు "కిశోరి వికాసం" ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కిశోర్ బాలికలను ఉద్దేశించి పార్వతి మాట్లాడుతూ బాల్యవివాహాల నిషేధ చట్టం-2026 ప్రకారం బాలికలకు 18 సం.లు, బాలురకు 21 సం.లు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని అలాకాకుండా బాల్యవివాహాలు చేసిన, ప్రోత్సహించిన, పాల్గొన్న వారికి 2 సం.లు జైలు శిక్ష, లక్ష జరిమానా విధిస్తారని, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను గూర్చి అవగాహన కలిగించిరి. విద్య ప్రాముఖ్యత ఫోక్సో చట్టం, జీవన నైపుణ్యాలు, బాలల హక్కులు ,సంపూర్ణ ఆరోగ్యం మరియు పోషకాహారం, బాలికల్లో వచ్చే శారీరక మార్పులు ,వ్యక్తిగత పరిశుభ్రతను గూర్చి తెలియజేసిరి. మీకు ఎలాంటి అవసరం ఏర్పడినా అత్యవసరం 112కు, ఉమెన్ హెల్ప్ లైన్ 181కు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు కాల్ చేయవచ్చునన్నారు. బాలికలందరూ బాల్యవివాహాలు చేసుకోమని, విద్యను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. తదుపరి గ్రామంలో కిశోరి వికాసం బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ పి బేబీ, వెల్ఫేర్ అసిస్టెంట్ యు రమాదేవి, డిజిటల్ అసిస్టెంట్ షేక్ అత్తర్, ఆశా వర్కర్ కళావతి, అంగన్వాడీ కార్యకర్తలు ఏ మంజుల, హెల్పర్స్ సౌందర్య, సుహాసిని, గ్రామంలోని కిశోర బాలికలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమి.. భావితరాలకు ఆరోగ్యానిద్దాం

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**

ఒంగోలు మన ఇంటి నుంచి, మన నగరం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని తెలిపారు. ఒంగోలు నగరంలోని కొత్త మార్కెట్‌లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జనార్ధన్ పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యానికి మరియు పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు.గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని జనార్ధన్‌రావు తెలిపారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గోపాలపురం ఎమ్మెల్యే వెంకట రాజు, కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఎంఈ ఐసయ్య, బండారు మదన్, పల్లపోతు వెంకటేశ్వర్లు, పాలపర్తి లక్ష్మీనారాయణ, కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### వైపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మే 16)**







పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వైపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మండల కేంద్రమైన త్రిపురాంతకం గ్రామంలో శనివారం నిర్వహిఁచిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయం నుండి జూనియర్ కాలేజీ వరకు పరిసరాలను పారిశుధ్య కార్మికులతో కలిసి ఆయన స్వయంగా పరిశుభ్రం చేశారు. అనంతరం త్రిపురాంతకం మండలంలోని 24 పంచాయతీలకు 42 నూతన మూడు చక్రాల రిక్షాలను ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పరిశుభ్రమైన గ్రామాలు ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, పారిశుధ్య కార్మికులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ విజయభాస్కర్, ఇన్చార్జ్ ఎండిఓ మురళి, మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి, ఏపీవో సుజాత, మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వలరాజు, దేవినేని చలమయ్య, ఆళ్ల నాసర్రెడ్డి, కటికి ఏడుకొండలు జనసేన పార్టీ అధ్యక్షులు మల్లికార్జున, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముని మల్లికార్జున, సొసైటీ అధ్యక్షులు మల్లెల అల్లురిరెడ్డి, గుత్త వెంకటనారాయణ, గుత్తా చంటి, పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ ఉద్యోగులు పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులకు సన్మానం

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 16)**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రయివేట్ పాఠశాల కు దిటుగా



మార్కులు సాధించడం ఆనందించదగ్గ విషయం అని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.పాపారావు అన్నారు.శనివారం చిన్నగంజాం జేడ్పి హైస్కూలు నందు చిన్నగంజాం మండలం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్' ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు సిహెచ్. వెంకట్ అధ్యక్షుతన మండల యుటిఎఫ్ నాయకులు మరియు ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదిలో పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనసభ నిర్వహించారు. ఇ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మరియు అధికారులు మండల పాఠశాల స్థాయిలో పదివ తరగతిలోమొదటి ముడు స్థానాలు సాధించిన విద్యార్థులకు మెమొంటో, బ్యాగ్, ఫైలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఇ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్. పాపారావు మరియు మండల విద్యశాఖదికారి ఎన్. కోటేశ్వరావు హాజరై వారిని అభినందించారు.ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మంచి ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులను ఎన్నికచేసి నియమించడంమే కాకుండా, విద్యార్థులకు అవసరమయిన అన్ని వసతులను కల్పించి మంచి బోధనను ఉద్యార్థులకు అందించటం వల్ల ప్రభుత్వ పాఠశాల ల్లోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు.పదిలో మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులను ప్రోత్సహించిన తల్లితండ్రులను, ఉత్తమ ఫలితాలకు కృషిచేసిన ఉపాధ్యాయుల సేవలను కోనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్ కోటేశ్వరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె శ్రీనివాసరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ పాపారావు, మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ వెంకట్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు బి బిక్షాలుబాబు, పి సురేష్, ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి, కె రామారావు, అర్ పోతురాజు, మండల శాఖ ప్రధానకార్యదర్శి ఎమ్ శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు సిహెచ్ సుబ్బారావు, షేక్ నాయబ్ రసూల్, కె సునీత, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# 5 బ్లాక్ స్పాట్స్ మీద సంయుక్త తనిఖీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉత్తర్వుల మేరకు జిల్లా ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల ఆధ్వర్యంలో శనివారం 5 బ్లాక్ స్పాట్స్ మీద సంయుక్త తనిఖీ నిర్వహించారు. జిల్లా మొత్తం మీద 23 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందన్నారు. అందులో 13 బ్లాక్ స్పాట్స్ ఫిబ్రవరి నెలలో సంయుక్తంగా తనిఖీ చేశామని, మిగిలిన 10 బ్లాక్ స్పాట్స్‌కి గాను ఐదు బ్లాక్ స్పాట్స్ నేడు సంయుక్త తనిఖీ చేపట్టామన్నారు. చాగొల్లు ఫ్లైఓవర్, మోచెర్ల ఎన్ హెచ్ 16, తెట్టు ఎన్ హెచ్ 16, చెవురు క్రాస్ రోడ్ ఎన్ హెచ్ 16, ఆంజనేయ కోల్డ్ స్టోరేజ్, ఒగుర్ గ్రామము, ఎన్ హెచ్ 167 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో కందుకూరు డిఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, కందుకూరు, గుడ్లూరు సిఐలు అన్వర్ భాష, నరేష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నేషనల్ హైవేస్ 16 అనిల్ కుమార్, వారి సిబ్బంది, ఎన్ హెచ్ 167, కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖాధికారి, మోటార్ వాహన తనిఖి అధికారి, సహాయ మోటార్ వాహన తనిఖి అధికారి పాల్గొని రహదారి ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి వాటి పై తీసుకోవలసిన చర్యలను చర్చించారు. తదుపరి ఉప రవాణా కమీషనర్ అర్ సుశీల జాతీయ రహదారి ఎన్‌హెచ్ 16 పై వాహన తనిఖీలు చేపట్టారు. ఇందులో వాహనము పై టార్పాలిన్ కట్టకుండా, సరైన రికార్డులు లేకుండా ఇసుక తోలుతున్న 4 ట్రాక్టర్‌లు, ట్రాలర్‌లను సీజ్ చేశారు.

# ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్ విద్యార్థులకు ఉద్యోగాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నందలి యూనివర్సిటీ కాలేజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఆక్వాకల్చర్‌లో 2024--26 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ రెండు సంవత్సరాల ఎంఎస్సీ ఆక్వాకల్చర్ కోర్సును పూర్తి చేసుకొని ఇటీవల నెల్లూరు జిల్లాలోని ఆల్ఫా మరినే కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగాలను సాధించారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ ఎండీ సుధాకర్ , హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్‌కు చెందిన సుప్రియ నిర్వహించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ డీవీర్ మూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్ విద్యార్థులు ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేసిన డిపార్ట్మెంట్ హెచ్ఓడీ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ దీ. హరిబాబు గారిని, అలాగే యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలమణిని అభినందించారు. అదేవిధంగా ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులైన డాక్టర్ బి. సురేష్, ఎ. అశ్వత్ నారాయణ , రాజ్యలక్ష్మి సేవలను ప్రశంసించారు. ఇదే విధంగా 2023--25 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు కూడా యూనివర్సిటీ కాలేజీ ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్‌లో తమ రెండు సంవత్సరాల ఎంఎస్సీ కోర్సును పూర్తి చేసి వంద శాతం ఉద్యోగాలను సాధించారు. ఈ విజయానికి కృషి చేసిన యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి రిజిస్ట్రార్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ హరిబాబు యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి ఉపాధ్యాయులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిన్నగంజాంను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

**మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ వినోద్ కుమార్**

**జూన్ 1 నుండి బీచ్‌ల నందు పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించాలి**









(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 16)

చిన్నగంజాం మండల పరిధిలో ఉన్న బీచ్‌లను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం జిల్లాలో స్వచ్ఛంధ్ర - స్వర్ణంధ్ర కార్యక్రమంలో బాగంగా శనివారం చిన గంజాం మండలం, గొనసపూడి గ్రామం నందు నిర్వహించిన స్వచ్ఛంధ్ర - స్వర్ణంధ్ర కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన గంజాం మండల పరిధిలో ఉన్న బీచ్ లను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

చిన్నగంజాం మండల పరిధిలో ఉన్న బీచ్లను మరడవులను బ్యాక్ వాటర్ ప్రాంతాలను సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్థానిక యువతలో కలిసి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సూర్యలంక, చీరాల బీచ్ తో పాటుగా చిన్నగంజాం మండలంలో పరిధిలో ఉన్న బీచ్ ల కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 900 కి.మీ సముద్రం తీరా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు. మత్స్య కారులు చేపల వేటతో వారి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న మోటుపల్లి నందు ఉన్న పురాతన మైన ఆలయం,మరియు మాడ అడవుల ప్రాంతాలలో ప్రవేటు సంస్థల ద్వారా బోటింగ్ ఏర్పాటు చేయడం కోసం ఈ ప్రాంతాలకు యన్ హెచ్ రోడ్డు నుండి 2 లేదా మూడు రోడ్లు అనుసందానం చేస్తే అటు తమిళనాడు, నెల్లూరు ప్రాంతాల నుండి బీచ్లకు ఎక్కువ మంది పర్యాటకుల రావడం జరుగుతుందన్నారు. ఈ మండల పరిధిలోని పర్యాటక రంగాన్ని ఒక మంచి సంపదగా సృష్టించుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారితో కూడా ఈ అంశానికి సంబంధించి మాట్లాడడం జరిగిందని ఆయన కూడా అంగీకరించి మీరు వెళ్లి పరిశీలించాలని చెప్పడం జరిగిందని తెలిపారు. జూన్ 1 నుండి పూర్తిగా బీచ్‌ల నందు ప్లాస్టిక్ నిషేధించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు క్లాత్ బ్యాగ్ లు తయ్యారు చేసుకొని అమ్ముకోవడం తో ఆదాయం వస్తోందని తెలిపారు, స్వయం సహాయక సంఘాల మహిళల కు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించే విధంగా మీ గ్రామంలోని ఉన్న వాడిన పాత చీరలను కొనుగోలు చేసి వాటితో క్లాత్ బ్యాగ్ తయారు చేసుకోవడం వల్ల వారం చివర్లో బీచ్ లకు సుమారు 10 వేల నుండి 15 వేల మంది పర్యాటకులు రావడం జరుగుతుందని అందులో వేయి మంది ఈ క్లాత్ బ్యాగులు కొనుగోలు చేయడం వల్ల మంచి ఆదాయం వస్తుందన్నారు. ఈరోజు ఈ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ గ్రామంలో సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడం గ్రామాన్ని ప్రసాదం పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పి 4 భాగంగా గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసుకున్న ప్రజాప్రతినిధులకు గ్రామస్తులకు మార్గదర్శకులు ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

అంతకుముందు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జలధార -జలహారతి కార్యక్రమంలో గొనసపూడి గ్రామంలోని మంచినీటి చెరువు గట్టుపై జిల్లా కలెక్టర్ కొబ్బరి ముక్కలను నాటడం జరిగింది. అనంతరం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర జలధార జలహారతికి సంబంధించి గుణసపూడి గ్రామంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీని ప్రారంభించి మానవహారం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రత పై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యం జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛంధ్ర స్వర్ణంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశం నందు డిఆర్డిఏ శ్ర్తీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి డ్వాక్రా మహిళల తయారుచేసిన ఊరగాయ పచ్చలను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేసి డ్వాక్రా సంఘాల మహిళలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు బ్యాంకు లింక్ ద్వారా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి, ఎస్‌డిసి, చీరాల ఇంచార్జి ఆర్‌డి ఓ లవన్న, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా పి డి లు విజయలక్ష్మి, బి సింగయ్య, ఆనంద్ పల్, డిపిఓ యల్ ప్రభాకర్‌రావు, డియంహెచ్ ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ లక్ష్మి, మార్క్‌ఫెడ్ డియం కారుణశ్రీ, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ ఆనంతరాజు, తహశీల్దార్ జె ప్రభాకరరావు, యంపిడిఓ కె ధనలక్ష్మి, గ్రామస్తులు పోద వీరయ్య చౌదరి, వెంకటరావు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు వరం వేసవి విజ్ఞాన శిబిరం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 16)

బద్వేలు పట్టణ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల్లో సృజనాత్మకత, పఠనాసక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడమే లక్ష్యంగా గ్రంథాలయాధికారి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో భాగంగా శనివారం డ్రాయింగ్ మాస్టర్ క్రాంతి రత్న విద్యార్థులకు ఆర్ట్స్, డ్రాయింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. అలాగే ప్రతిరోజూ హ్యాండ్‌రైటింగ్, కథలు చెప్పడం, పద్యపఠనం, వ్యాసరచన, పుస్తక పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక ఆటలు వంటి విభిన్న అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, శిక్షకులు విద్యార్థులకు ఆసక్తికరంగా బోధిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న పోటీ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారు. ముఖ్యంగా కథలు చెప్పడం, చిత్రలేఖనం, అందమైన చేతిరాత పోటీలకు మంచి స్పందన లభిస్తోంది. తల్లిదండ్రులు కూడా ఈ శిబిరాన్ని అభినందిస్తూ, వేసవి సెలవుల్లో పిల్లలకు మంచి మార్గదర్శక కార్యక్రమంగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఎస్సీ, ఎస్టీ హత్య కేసుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలి

**ఎస్పీ ఆఫీసు నుండి ఎఫ్ఐఆర్,చార్జిషీట్లు వెంటనే తెప్పించాలి**
**మెజిస్ట్రేయల్ సూపర్నెంట్ని వెంటనే నియమించాలి**
**మార్కాపురం జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేసిన**
**దళిత నేత నీలం నాగేంద్రరావు**

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 16)

జనవరిలో ఏర్పడిన మార్కాపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ హత్య కేసుల్లో బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు మంజూరు చేయాలని, అలాగే ఎస్సీ ఎస్టీ కేసులను పర్యవేక్షించే మెజిస్టీరియల్ సూపర్నెంట్‌ను వెంటనే నియమించాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత కు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. శనివారం మార్కాపురం జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయ సునీతను కలిసి ఎస్సీ ఎస్టీ సమస్యలపై నీలం నాగేంద్ర చర్చించారు. పూర్వపు ప్రకాశం జిల్లాలో కలసి ఉన్న మార్కాపురం డివిజన్ ను డివిజన్లో జరిగిన ఎస్సీ ఎస్టీ హత్య అత్యాచార మరియు దాడుల ఎస్సీ ఎస్టీ కేసుల ఫైల్ ప్రస్తుత మార్కాపురం కలెక్టరేట్ కు వచ్చే అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పడి నాలుగు నెలలు అయినా ఎస్సీ ఎస్టీ కేసుల ఫైళ్లను పర్యవేక్షించే మెజిస్టీరియల్ సూపర్నెంట్ ను ఇంతవరకు నియమించలేదన్నారు. ప్రస్తుతం కలెక్టరేట్లో రజాక్ అనే సీనియర్ అసిస్టెంట్ మాత్రమే ఎస్సీ ఎస్టీ ఫైళ్ళపై కుస్తీ పడుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులకు రిలీఫ్ ఇచ్చే ప్రస్తుతం అమల్లో ఉన్న జీవోలు కాపీలు కూడా మార్కాపురం కలెక్టరేట్లో లేవన్నారు. మార్కాపురం జిల్లాకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ కేసుల ఫైల్స్ మెయిల్ ద్వారా మరియు ఫిసికల్గా మార్కాపురం కలెక్టరేట్కు చేరిన ఆ మూట ఇంతవరకు ఇవ్వలేదన్నారు. గతంలో తాము మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఇచ్చిన ఎస్సీ ఎస్టీ ఫిర్యాదులు కూడా కనిపించడం లేదన్నారు. అంతట తాము ప్రకాశం జిల్లా ఆర్ డి ఆర్ ఓ బులేసు ద్వారా పంపిన రెండు పిటిషన్లు మాత్రమే మార్కాపురం కలెక్టరేట్లో ప్రస్తుతం ఉన్నాయన్నారు. జనవరి ఒకటవ తేదీన బేస్తవారిపేట లో జరిగిన జయంబు కృష్ణయ్య అను ఎస్టి యానాది కులస్తుని హత్య కేసులో రిలీఫ్ మంజూరుకు ఎస్పీ రిపోర్టు మరియు తాసిల్దార్ రిపోర్టు కావలసి ఉండగా కేవలం తర్లపాడు తాసిల్దార్ కు మాత్రమే పంపారన్నారు. అలాగే ఎర్రగొండపాలెం లో గత సంవత్సరం



జరిగిన తుమాటి చెన్నమ్మ హత్య కేసులో కుమారుడు తు మాటి చెన్నకేశవులకు ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ మంజూరు చేస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్ పంపిన ఫైల్ కూడా పీఠముడి విప్పలేదన్నారు. గిద్దలూరు లో పందేటి ప్రతాపను మాదిగ కులస్తుని హత్య కేసులో కుమారుడు రాజ్ కుమార్ కు ఉద్యోగం ఇవ్వాలన్న ప్రకాశం జిల్లా కలెక్టర్ ప్రతిపాదన కూడా మార్కాపురం కలెక్టరేట్ మేజిస్ట్రేట్ సెక్షన్ మూటలోనే ఉందన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ అత్యాచార బాలన్మరణ కేసుల్లో కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వవలసి ఉందన్నారు. సాధారణ ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ ఇవ్వటానికి కూడా చర్యలు తీసుకోవాలని మార్కాపురం కలెక్టర్ ను నీలం నాగేంద్రరావు కోరారు. అలాగే మార్కాపురం జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ఎస్సీ ఎస్టీ ఎఫ్ ఐ ఆర్ లు మరియు ఛార్జ్ సీట్ కాఫీలు త్వరగా తెప్పించి బాధితులకు రిలీఫ్ మంజూరు చేయాలన్నారు. అలాగే ప్రకాశం జిల్లా కలెక్టరేట్ నుండి వచ్చిన ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫైళ్లను త్వరగా పరిశీలించి బాధితులకు ఉద్యోగాలు రిలీఫ్లు ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్లు మంజూరు చేయుటకు మార్కాపురం కలెక్టరేట్కు యుద్ధ ప్రాతిపదికన మెజిస్టీరియల్ సూపర్నెంట్ ను నియమించాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీతకు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. మార్కాపురం జిల్లాలో సిబ్బంది కొరత ఉందని త్వరలో మెజిస్టీరియల్ సూపర్నెంట్ నియమిస్తామని బాధితులకు రిలీఫ్ అందటానికి చర్యలు తీసుకుంటామని మార్కాపురం కలెక్టర్ నీలం నాగేంద్రరావుకు తెలియజేశారు. మార్కాపురం జిల్లా కలెక్టర్ ను కలసిన వారిలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, బొమ్మల వంశీ, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, మార్కాపురం అంబేద్కర్ ఛానల్ ప్రతినిధి నూతలపాటి రాజు, జుంజు మహేష్, తదితరులు ఉన్నారు.

# పిఎం సూర్యఘర్ పురోగతి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పై సమీక్ష





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్‌శాఖ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్ఎస్, నూతన సబ్‌స్టేషన్స్ వర్క్స్ త్వరగా చెయ్యాలని, పిఎం సూర్య ఘర్ పురోగతి మీద, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, స్మార్ట్ మీటర్ల గురించి, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, రానున్న వేసవిలో నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం తీసుకోవలసిన చర్యలు వాటి ప్రణాళికలు గురించి చర్చించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని, దాని కోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల శాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. విద్యుత్ కలెక్షన్లు, బకాయిలు మీద సమీక్ష నిర్వహించారు. త్వరగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక్క విద్యుత్ అధికారి కృషి చేయాలని , అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ బకాయిల వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, వెంకటేశ్వర్లు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈఈలు, ఏఈలు, ఎస్ఏవో, వీఆర్వో, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ తరగతిలో మెరిసిన మత్స్యకార విద్యార్థులకు అభినందన ప్రతిభా పురస్కారాలు అందించనున్న డాక్టర్ చాపల వంశీకృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

మత్స్య కార గ్రామాలలో విద్యాభివృద్ధి కోసం, విద్యార్థులను ఉన్నత చదువులకు, ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించడం కోసం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ సంవత్సరం నూతన ప్రకాశం జిల్లాలో పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన మత్స్యకార విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయడం జరుగును. ఒంగోలు గుంటూరు రోడ్డు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించు ఈ ప్రతిభా పురస్కారాల వేడుకలు ఒంగోలులోని ఐఎంఏ హాల్‌లో మే 31వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో 500 మార్కులు పైన సాధించిన విద్యార్థులు అందరికీ నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపిక, శాలువా తో సత్కరించి అభినందించడం జరుగుతుంది. అలాగే జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన మత్స్యకార విద్యార్థికి ఉత్తమ విద్యార్థి అవార్డు, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటుగా రూ.10,116 స్కాలర్ షిప్ నగదు బహుమతి అందించబడుతుందన్నారు. నూతన ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో చదివి 500, అంతకు పైన మార్కులు వచ్చిన విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తమ పేర్లు, వివరాలను 9849595190 మొబైల్ నెంబర్‌కు వాట్సప్ ద్వారా పంపి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థి పూర్తి పేరు, విద్యార్థి మార్కుల లిస్ట్, విద్యార్థి చదివిన పాఠశాల, విద్యార్థి చిరునామా, విద్యార్థి మొబైల్ నంబర్, విద్యార్థి ఫోటోలు అందించాలన్నారు. మరిన్ని వివరాలకు మీ గ్రామంలోని మత్స్యకార సంక్షేమ సమితి నాయకులను గాని, మీ జిల్లా అధ్యక్షులు పొన్నపూడి వెంకటేశ్వర్లు 9848987313, ప్రధానకార్యదర్శి కొక్కిలిగడ్డ శ్రీనివాసులు 9908326678 నెంబర్లను సంప్రదించాలన్నారు.





# వెలుగు - డీఆర్డీఏ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 16)

వెలుగు - డీఆర్డీఏ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మంత్రి డోలా బాల వీరాంజనేయలు ఆదేశాలు మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో సంఘాల ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ గ్రామాలలో పరిశుభ్రత పై మండల కార్యాలయంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద అవగాహనా ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ర్యాలీ అనంతరం పతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బివి నరసింహ మూర్తి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం పారిశుధ్య కార్యక్రమం పై గ్రామాలలో అవగాహనా కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలియచేసారు. అదే విధంగా ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను వేరు వేరు బాక్స్‌లలో వేయాలని తెలియచేసారు. అదే విధంగా ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయుకులు నర్సారెడ్డి, ఏపీఎం ఎల్ కోటేశ్వరరావు, డిప్యుటీ ఎండీవో నాగూర్ మీరావలి, రాంబాబు, పంచాయతి కార్యదర్శి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నవనీతమ్మ, సీసీలు ఎజ్రా, కళ్యాణి, రామయ్య, వీవోఏలు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలకు సీఎం చంద్రబాబు ఆదేశం



**చివరి రైతు వద్ద నిల్వ ఉన్న సరుకు కొనుగోలు**
**కేంద్రంతో మాట్లాడి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం**
**సోమవారం నుంచి కొనుగోలు చేసేలా ఆదేశాలు**
**ఎమ్మెల్యే ఏలూరి కృషితో రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం**
**ముఖ్యమంత్రి కార్యదర్శి రాజమౌళి తో టెలి కాన్ఫరెన్స్**
**రైతుల నష్టపోకుండా మద్దతు ధరకు కృషి**
**ప్రతి రైతుకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**రైతు శ్రేయస్సు కట్టుబడిన కూటమి ప్రభుత్వం**
**ఎమ్మెల్యే ఏలూరి స్పష్టీకరణ**

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 16)

శనగల కొనుగోలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, శనగ రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. రైతుల వద్ద ఇంకా శనగ పంట నిల్వలో ఉన్న నేపథ్యంలో చివరి రైతు వద్ద ఉన్న సరుకు వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. సోమవారం నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శనగ రైతుల సమస్యను ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యదర్శి రాజమౌళి, సంప్రదింపులు జరిపి ఎమ్మెల్యే ఏలూరి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులు నష్టపోకుండా మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. దీనిపై సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అదనపు క్వాంటిటీని ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా గ్రీన్ సిగ్నల్ తీసుకువచ్చారని వివరించారు. రైతుల వద్ద నిల్వలో ఉన్న ప్రతి గింజకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. మధ్యవర్తుల కారణంగా రైతులు నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు శ్రేయస్సుకే ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతుకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతు సంక్షేమం విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు. శనగ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులకు సూచించారు.

# మంత్రి స్వామితో ప్రకాశం, నెల్లూరు టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు మర్యాదపూర్వక భేటీ





(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, మే 16)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో ప్రకాశం, నెల్లూరు జిల్లాల టిడిపి జోనల్ కో ఆర్డినేటర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో ఒంగోలు టిడిపి పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులపై వీరు చర్చించారు.

# పైడా సాత్విక పుట్టినరోజు సందర్భంగా బద్వేల్‌లో మజ్జిగ వితరణ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 16)

బెంగళూరు నివాసి పైడా సురేష్ బాబు, శ్రీమతి వాణి శైలజ దంపతుల కుమార్తె సాత్విక పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం బద్వేల్ పట్టణంలో చల్లటి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైదుకూరు రోడ్డులో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం వద్ద సాత్విక మేనమామ, ప్రముఖ అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. ఎండ తీవ్రతకు అల్లాడుతున్న పలువురు పాదచారులకు, ప్రయాణికులకు ఈ సందర్భంగా చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. పుట్టినరోజున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కె.వి. సుబ్బారావు, ప్రముఖ విద్యావేత్త సి.వి. నాగేశ్వరరావు, ఉరిమి సుబ్బారావు, కొలిశెట్టి సుబ్బారావు, జొన్నలగడ్డ సుధాకర్, తులసి వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

## వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో నేతలు డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను రద్దు చేయాలని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గేంత వరకు దేశమంతా వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఒంగోలు సాగర్ హోటల్ సెంటర్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూకేంద్ర ఎన్డిఎ ప్రభుత్వం పెట్రోల్ పై 3.30పై, డీజిల్ పై 3.14పై పెంచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ లీటరు 112.50పై, డీజిల్ రూ.101 చేరిందని తెలిపారు. దీనివలన దేశంలో ఉన్న నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరిగిపోతాయన్నారు. రైతాంగం దెబ్బతింటుందని, రవాణా రంగం కుదేలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్నటి వరకు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముందు ఒక్క నయాపైసా పెట్రోల్, డీజిల్ పై పెంచబోమని మోడీ, బీజేపీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడం అయిపోగానే ధరలు పెంచి ప్రజలకు నమ్మక ద్రోహం చేసిందని మండిపడ్డారు. పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితులను అడ్డం పెట్టుకుని మోడీ ప్రభుత్వం ఈ కుట్రలు పన్నుతుందన్నారు. ధరల పెంపు ఈ దశలో జరిగింది కాదనీ, నిన్న, మొన్న హైదరాబాద్ లో పొదుపు చేయాలని మాట్లాడటం వెనుక అంతర్యం ఈ ధరలు పెంచేందుకు ప్రజలను మానసికంగా సిద్ధం చేయడం కోసమేనని అన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ పై కేంద్రం రూ.21 టాక్స్, రాష్ట్ర టాక్స్ రూ.25 వసూళ్ళు చేస్తుందన్నారు. రూ.45-46 పెట్రోల్, డీజిల్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూళ్ళు చేస్తున్నాయన్నారు. ఈ పన్నులు తగ్గించుకోకుండా ప్రజల జేబులు కొట్టి ప్రభుత్వ ఖజానా నింపుకుంటుందన్నారు. 12 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వానికే రూ.30 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ఆ డబ్బు ఖర్చు చేయాలని కోరారు. ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బు ఖర్చు చేయకుండా ప్రజలపై భారం ఎందుకు వేస్తున్నారు అని ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ ట్రంప్, అమెరికాకు మోడీ లొంగిపోయారని విమర్శించారు. రష్యా నుండి చౌకగా ఆయిల్ వస్తుంటే కొనుగోలు ఆపేశారని, ఇరాన్ దగ్గర చౌకగా ఆయిల్ వస్తుంటే అమెరికాకు మద్దతు తెలుపుతారు అని ధ్వజమెత్తారు. అమెరికాకు లొంగిపోయి దాని భారాన్ని ప్రజలపై వేస్తున్నారని అన్నారు. ఇదే బిజెపి దేశభక్తి వారి లొంగుబాటు భారం ప్రజలపై వేస్తున్నారు అని దుయ్యబట్టారు. ఇప్పటికే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, వారు మాత్రం కోట్ల రూపాయలను ఖర్చులు చేస్తూ ప్రజలకు నీతి సూత్రాలు చెబుతున్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు రద్దు చేయాలని కోరారు. సిపిఐ ఎంఎల్ నాయకులు లలిత కుమారి మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గేంత వరకు వామపక్షాలతో పాటు లైకికవాదులను కలుపుకొని దేశమంతా పోరాటం కొనసాగిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూవంట గ్యాస్ రూ.50, కమర్షియల్ గ్యాస్ దాదాపు రూ.1000 పెంచడం వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. చిన్న చిన్న టిఫిన్ సెంటర్లు, హోటళ్లు మూతపడి ఉపాధిలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఇప్పుడు చమురు ధరలు పెంచడం వల్ల రవాణా రంగంపై పెనుభారం పడనుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి నడిపారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు జీ రమేష్, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత రాష్ట్రం పై చైతన్య కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 16)

స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "బ్రింగ్ యువర్ ఓన్ బ్యాగ్-ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" థీమ్‌తో కనిగిరి ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ వినియోగం కారణంగా గుండె,శ్వాసకోశ, క్యాన్సర్ వంటి అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రజలు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి,వస్త్ర సంచులు మరియు పర్యావరణ హిత బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ "బ్రింగ్ యువర్ ఓన్ బ్యాగ్ " భావనను అలవాటు చేసుకుని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అనంతరం అధికారులు, సిబ్బంది, ప్రయాణికులతో కలిసి స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ " లీకేజి" మోడీ ప్రభుత్వ మైలేజీ...

# నీట్ ఆత్మహత్య కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలి

## పరీక్ష రాసిన 23 లక్షల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

## దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

నీట్ లీకేజీ మోడీ ప్రభుత్వ మైలేజీకి మాయని మచ్చ అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు ధ్వజమెత్తారు. శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నేల నాగేంద్రరావు మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీక్ కావటంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున ఇవ్వాలని అలాగే నీట్ పరీక్ష రాసిన వైద్య విద్యార్థులకు నష్టపరిహారంగా ఐదు లక్షల రూపాయలు మోడీ ప్రభుత్వం ఇవ్వాలని దళిత కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ పాసై సంవత్సరాలు పాటు కోచింగ్‌లు తీసుకొని నీటి పరీక్ష రాసిన విద్యార్థులకు మోడీ ప్రభుత్వం వైద్య విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను మానసిక రోగులుగా మార్చిందన్నారు. ప్రత్యేక నీట్ పరీక్షలు నీట్ అసలు లీక్ అవుతానే ఉన్నాయి. నీట్ పరీక్ష పేపర్లు ముందుగానే కోట్ల రూపాయలకు బిజెపి ప్రభుత్వం బ్రోకర్లు అమ్ముకుంటున్నారన్నారు. కానీ ఈ సంవత్సరం నీట్ పేపర్ లీక్ అయిన విషయం ప్రజలందరికీ తెలిసేలా చేసిన బిజెపి లీకు వీరులకు కమల ధన్యవాదములు అన్నారు. నీట్ లీక్ వెనక బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ అధిపతిలో ఉన్నారన్నారు. అలాగే అధికార ప్రతిపక్ష లకు చెందిన ఫండింగ్ ఏజెంట్లు ఉన్నారన్నారు. క్రిమినల్ కేసులు అరెస్టులు ఉండవన్న అధికార పార్టీ నేతల అండదండలతోనే నీట్ పేపర్ లీకేజీ జరిగిందన్నారు. ఉత్తరప్రదేశ్ లో నేరం రుచువు కాకుండానే దళిత బహుజన మైనార్టీలను వందలాది మందిని మోడీ కను సన్నల్లో ూూ విశ్వవిందు పరిషత్ ఆశీర్వాదంతో అక్కడి బిజెపి ప్రభుత్వం చంపేసిందన్నారు. చిన్న నేరాలకే బిజెపి ప్రభుత్వాలు దళిత మైనారిటీ ఇళ్లను కోర్టులతో సంబంధం లేకుండా హిందూ ఫ్యాక్షనిజం పేరుతో బుల్డోజర్ పాలన సాగించారన్నారు. వైద్యం నారాయణో హరి అన్న సూక్తిని తిరగరాస్తు వైద్య ప్రవేశ పరీక్ష లీకేజీ మోడీ అంటూ వైద్య వృత్తిలోకి రావాలనుకుంటున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు అల్లాడిపోతున్నారన్నారు. ఎలక్షన్లలో ఈవీఎం లు ట్యాంపరింగ్ చేసి ప్రతిపక్ష పార్టీలను ఓడిస్తున్న మోడీ అమిత్ షా ల ఏజెంట్ లు నీట్ లీకేజీ వెనక కూడా ఉన్నారన్నారు. వేలాదిమంది వైద్య విద్యార్థుల మానసిక శోభకు గురి చేసిన నీట్ లీకేజీ పెద్ద కమ్మలాలను దేశద్రోహం క్రింద అరెస్టు చేయాలన్నారు. అంతరిక్షంలోకి విజయవంతంగా రాకెట్లు పంపిస్తున్నామని చెప్పుకుంటున్న విశ్వగురు వైద్య విద్యార్థుల ప్రవేశ పరీక్ష నీట్ పేపర్ లీకేజీ కావటం కమలనాథుల అవినీతి అక్రమాలకు అధికార దుర్వినియోగానికి నిదర్శనమని దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్రరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి నాయకులు పత్రా బంగారం, బొమ్మల వంశీ, యానాది సంఘం నాయకులు కోలా జీవరత్నం, మాలసభ కన్వీనర్ మేడికొండ మురళి, దేవరపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# 20న కెమిస్టుల బంద్‌ను జయప్రదం చేయాలి

## బద్వేల్ మెడికల్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 16)

ఈ నెల 20న బద్వేల్ పట్టణంలో జరగబోవు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోవు బందును జయప్రదం చేయాలని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణ గౌరవ అధ్యక్షులు కేవీ సుబ్బారావు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ ఈ-ఫార్మసీల నియంత్రణ, అన్యాయమైన డిస్కౌంట్ విధానాలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (ఐఓసీడ్ ) ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20న (బుధవారం) దేశవ్యాప్త బంద్‌లో పాల్గొంటున్నట్లు బద్వేల్ కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 12.40 లక్షలకు పైగా కెమిస్టులు, వారిపై ఆధారపడిన సుమారు 5 కోట్ల మంది జీవనాధారం ఈ-ఫార్మసీల కారణంగా ప్రమాదంలో పడిందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ విక్రయాల వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరించారు.

**ప్రజారోగ్యానికి ముప్పు :**

భౌతిక ధృవీకరణ లేకుండా మందుల విక్రయం, ఏఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్లు, యాంటీబయోటిక్స్ మరియు అలవాటు కలిగించే మందుల విక్రయాల వల్ల యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ ( ఏఎన్ఆర్ ) వంటి సమస్యలు పెరుగుతున్నాయన్నారు. పెద్ద కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లతో మార్కెట్‌ను నియంత్రించాలని చూడటం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చిన్న కెమిస్టుల మనుగడ కష్టమవుతోంది. తాత్కాలిక నిబంధనల రద్దు: కోవిడ్ సమయంలో జారీ చేసిన అత్యవసర నోటిఫికేషన్ (జిఎస్ఆర్ 220) ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, డ్రగ్ రూల్ 65ని బలహీనపరిచే చర్యలను ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ప్రధాని నరేంద్ర మోదీకి వినతి పత్రాలు సమర్పించినా ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే బంద్‌కు పిలుపునిచ్చినట్లు అసోసియేషన్ తెలిపింది. “ఇది కేవలం వ్యాపార సమస్య కాదు, రోగుల భద్రతకు సంబంధించిన అంశం” అని ఏఐఓ సిడి ప్రతినిధులు పేర్కొన్నారు.




ఈ కార్యక్రమంలో బద్వేల్ కెమిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రాధాకృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు కెవి సుబ్బారావు, వి మురలీధర్ రెడ్డి, కార్యదర్శి డి సుబ్బరాజా, కోశాధికారి ఎం సుధాకర్, ఉపాధ్యక్షులు సివి సుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కందుల దంపతులు







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 16)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సతీమణి కందుల వసంతలక్ష్మి, కుటుంబ సమేతంగా అమావాస్య సందర్భంగా శనివారం పట్టణంలోని శ్రీ అల్లూరి పోలేరమ్మ అమ్మవారి దేవాలయంలో నింబు పూజోత్సవం, ప్రత్యేక అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనాలు అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# ఆపరేషన్ కోసం ఆర్థిక చేయూత



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 16)

కరేడు గ్రామంలో కంటి సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి ఆపరేషన్ నిమిత్తం శనివారం ఆర్థిక చేయూత అందించారు. కంటి ఆపరేషన్ అవసరమైన పాదాల శ్రీనివాసరెడ్డికి కరేడు గ్రామానికి చెందిన బుర్ర మధుసూదన్ యాదవ్ అభిమాని పెల్లేటి భాస్కర్ రెడ్డి రూ.6,000లు ఆర్థిక సహాయం అందించారు. బుర్ర పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఈ నగదును ఆయనకు అందించారు. ఆర్థిక సాయం అందించిన భాస్కర్ రెడ్డిని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి అభినందించారు.

# భవిష్యత్తులో నీటి సమస్యలు లేకుండా చేయడమే జలహారతి లక్ష్యం

## జిల్లా కలెక్టర్ విజయ సునీత

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 16)

భవిష్యత్తులో నీటి సమస్యలు లేకుండా చేయడమే జల ధార జలహారతి పథక ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. శనివారం కనిగిరిలో జలధార -జల హారతి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం కింద జిల్లాలో 3600 పనులు గుర్తించినట్లు వివరించారు. దాతల సహకారంతో చెరువుల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా కనిగిరి పట్టణంలో నీటి దొరివు ను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాగు చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమాన్ని మరింత చొరవతో అధికారులు, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.








# సమాజ అభివృద్ధికి పాటుపడిన వాళ్ళే గొప్పవాళ్లు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

డబ్బులు సంపాదించడం గొప్ప కాదని సంపాదించిన ధనాన్ని పేద వారి అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలకు వినియోగించి సమాజ అభివృద్ధికి పాటుపడిన వాళ్ళే గొప్పవాళ్ళని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ చెప్పారు. శనివారం సాయంత్రం సంతనూతలపాడు, మద్దిపాడు మండలాలల్లోని పంచాయితీలకు వీల్ చైర్ లు 45, పేద మహిళలకు రూ.12,000 విలువైన మోటారుతో కూడిన కుట్టుమిషన్లు 9 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వీల్ చైర్లను పంచాయతీలో జాగ్రత్తగా మెయింటైన్ చేస్తూ అర్హులైన వారందరికీ ఉపయోగించే విధంగా వాడాలని కోరారు. శనివారం సాయంత్రం ఒంగోలు అర్జున్ ఇన్ఫ్రా ఓపెన్ ఆడిటోరియంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రావిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మూడు గ్రామాల్లో ఒక్కొక్కటి నాలుగున్నర లక్ష రూపాయల విలువైన మంచినీటి ప్లాంట్లు అమర్చావని, ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు చాలామందికి సైకిళ్ళు పంపిణీ చేశామని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా విరివిగా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా చైర్మన్ బి వి లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య అధ్యక్షులు బెల్లం జయంతి బాబు, అర్జున్ ఇన్ఫ్రా అధినేత బొమ్మిశెట్టి శంకర్రావు, ఏపీ కాకతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు తదితరులు ప్రసంగించారు. క్లబ్ కార్యదర్శి కొల్లూరు శ్రీనివాసరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు రెండు మండలాలు ఎంపీడీవోలు వేదిక అలంకరించారు. క్లబ్ సభ్యులు గుమ్మడి శ్రీధర్, నర్రా సురేంద్రబాబు, చుండూరు కిషోర్ బాబు, కొమ్మాలపాటి వెంకట్రావు, బి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# 26 పంచాయితీలకు చెత్త సేకరణ రిక్షాల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 16)

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం అద్దంకి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు ట్రై సైకిల్ కార్టు పుల్లర్లు (చెత్త సేకరణ రిక్షాలు) పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ లక్ష్మి శ్రీనివాసరావు, అద్దంకి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి బి. వరూధినిలు కలిసి ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు రిక్షాలను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లక్ష్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయం మేరకు గ్రామాలను చెత్త రహితంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం. ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సేకరించడానికి ఈ ట్రై సైకిల్ రిక్షాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రతి గ్రామ పంచాయతీ పరిశుభ్రతలో ఆదర్శంగా నిలవాలి” అని పిలుపునిచ్చారు. ఎంపీడీవో మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల్లో 100% డోర్ టు డోర్ చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలమూరిపాడు గ్రామ ప్రత్యేక అధికారి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, మండల పరిషత్ సిబ్బంది, తెదేపా నేతలు కరిముల్లా, రామారావు, అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

షణ్ముఖ
# వెలుగు

ePaper
www.shanmukhavelugu.com


# చిరు వ్యాపారులకు అండగా డిజేఆర్ ట్రస్ట్

## 100 గొడుగులను పంపిణీ చేసిన ట్రస్ట్ నిర్వాహకులు

### దామచర్ల నాగ సత్యలత, అనీషా లక్ష్మి, తనూజ లక్ష్మి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)
మండుతున్న ఎండలను సైతం లెక్కపెట్టకుండా తమ స్వయం శక్తితో కుటుంబాన్ని పోషించుకునే చిరు వ్యాపారులకు అండగా మేమున్నాం అంటూ డీ జే ఆర్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. రోడ్డు మార్జిన్లలో తోపుడు బండ్లు పెట్టుకుని, కింద కూర్చుని వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులైన పేద వారికి ఎండ వేడిమి నుండి కాపాడుకుని, అనారోగ్యం బారిన పడకుండా తమ కుటుంబానికి ఆధారంగా ఉండేలా శనివారం డీజేఆర్ ట్రస్ట్




తరపున ఒంగోలు నగరం లో 100 గొడుగులను ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల నాగ సత్యలత, దామచర్ల అనీషా లక్ష్మి, దామచర్ల తనూజ లక్ష్మి పంపిణీ చేశారు. వేసవికాలాన్ని దృష్టి లో ఉంచుకొని ఒంగోలు నగర ప్రజలతోపాటు వివిధ పనుల కోసం ఒంగోలుకు విచ్చేసే ప్రజల కొరకు డీజే ట్రస్ట్ తరపున నగరంలో వివిధ ప్రాంతాల్లో మజ్జిగ.. మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మండే ఎండలను సైతం లెక్కపెట్టకుండా తమ కుటుంబానికి ఆధారంగా ఉండే చిరు వ్యాపారులకు అండగా నిలవాలని భావించి గొడుగులను పంపిణీ చేయడం జరిగిందని డిజేఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల నాగ సత్యలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.






---

# కొరతగా ఉన్న నాడప్ పిట్స్‌ను త్వరితగతిన నిర్మించాలి






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 16)
మండల కేంద్రమైన పొన్నలూరు రామాలయం వద్ద, నాగిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ ప్రజలకు అందుబాటులో ఉంచి సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించి అమ్మగా వచ్చిన డబ్బులు గ్రామపంచాయతీకి జమ చేయవలసిందిగా ఆదేశించారు. కొరతగా ఉన్న నాడప్ పిట్స్ ను త్వరి తగతిన నిర్మించి తడి చెత్తను కంపోస్ట్ చేయాలని సూచించారు. ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ పరిసరాల్లో హార్టికల్చర్ శాఖ సహకారంతో మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్ బాబు, సచివాలయం సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# తెలుగుదేశంపార్టీ మహానాడును వర్చువల్ గా నిర్వహిస్తున్నాం

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల పాలనలో ఒంగోలులో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. ఇప్పటికే నగర సుందరీకరణ పనులు చేపట్టామని రానున్న కాలంలో అమృత్ పనులు చేపట్టి ప్రజలకు ప్రతి రోజు త్రాగునీరు అందిస్తామని అన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఏర్పడ్డ చమురు సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఇంధనాన్ని ఆదా చేయాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలుగుదేశం పార్టీ మహానాడును వర్చువల్‌గా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు అని అందులో భాగంగానే ఈ ఏడాది మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నట్లు దామచర్ల తెలియజేశారు. అన్ని నియోజకవర్గాల్లో ప్రతి కార్యాలయంలో మహానాడును వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు.

# సుప్రభాతసేవలో వరికుంట్ల అనిల్ దంపతులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 16)
తిరుమల తిరుపతి దేవస్థానం నందు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాత సేవలో శనివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), సతీమణి సురేఖలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బద్వేల్‌లో ఘనంగా మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ జన్మదిన వేడుకలు

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### వృద్ధాశ్రమంలో అల్పాహారం, పండ్లు, మజ్జిగ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 16)
కడప జిల్లా బద్వేల్ పట్టణంలో మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్ జన్మదిన వేడుకలు శనివారం బద్వేల్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కె.వి. సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీజీ వెంకటేశ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ.. ముందుగా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన పేరిట అర్చకులు ప్రత్యేక అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు.

**సేవా కార్యక్రమాలతో ఆదర్శం :**
పూజా కార్యక్రమాల అనంతరం, సమాజంలో ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు అల్పాహారం, తినుబండారాలు, మరియు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ ఆవరణంలోనే టీజీ వెంకటేశ్ జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నిస్సహాయులకు సేవ చేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అందరికీ ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. అలాగే మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద పలువురు పాదాచార్యులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
ఽఈ ఘనమైన వేడుకల్లో మార్కెట్ యార్డు డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజ,వార్త రమణ ప్రముఖ విద్యావేత్త సి.వి. నాగేశ్వరరావు, ఉరిమి సుబ్బారావు, సముద్రాల పుల్లయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు, గుడుగుంట్ల రామప్రసాద్, చిందుకూరి ప్రసాద్, దాసో సతీష్‌లతో పాటు పట్టణంలోని పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, టీజీ వెంకటేశ్ కి డిజిటల్, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# ఎస్ఐ సైదుబాబును సత్కరించిన టిడిపి నేతలు




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 16)
పెద్దారవీడు మండల ఎస్ఐ సైదుబాబు ను పెద్దారవీడు మండల టీడీపీ కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఆనెకాళ్ళ శ్రీనివాసరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు నందిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఐటీడీపి అధ్యక్షులు భీమవరపు ప్రసన్న మూర్తిలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజల సమస్యలు, శాంతి భద్రతల పరిస్థితి, గ్రామాల్లో నెలకొన్న పలు అంశాల గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజల సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణ, సామాజిక సామరస్యాన్ని కాపాడడం, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై చర్చించారు. అదేవిధంగా మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రజలకు చేరేలా పరస్పర సహకారంతో పనిచేయాలని కోరారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే మండలం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com